

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



గురువారం 20 ఫిబ్రవరి 2025 | 5 పేజీలు


## బిజెపికి ఓట్లు అడిగే

# నైతిక హక్కు లేదు

### - కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యల పరిష్కారం

### - పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**సూర్య కామారెడ్డి**

ఈనెల 27న జరిగే కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్స్పష్టం చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పిసిసి చీఫ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఆలోచిం చి ఓటు వేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కా రమవుతాయని పేర్కొన్నారు. కరీంనగర్- మెదక్ - ఆదిలాబాద్- నిజా మాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆదరించి గెలిపిస్తే అన్ని విధాలా మేలు (మిగతా 2లో)





## బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను

# తనిఖీ చేసిన కలెక్టర్

### - పోతంగల్ పీ.హెచ్.సీ పరిశీలన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కోటగిరిలో బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుండగా, సరిపడా ఫ్యాకల్టీ ఉన్నారా అని ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ ముబీన్ ను అడిగి తెలుసుకున్నారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు (మిగతా 2లో)

## విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్‌ను

# అప్ డేట్ చేయించాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆయా పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్ చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశిం చారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. హైదరాబాద్ నుండి వీ.సీ ద్వారా డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐదేళ్లలోపు వయస్సు గల చిన్నారులు 61412 మంది, పదిహేను సంవత్సరాల వయస్సు గల వారు 40275 మంది ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ పెండింగ్ లో ఉందని డీ.డీ చైతన్యరెడ్డి తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల బయోమెట్రిక్ అప్ డేట్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. ఆయా పాఠశాలల వారీగా ముందస్తు సమాచారం అందిస్తూ బయోమెట్రిక్ అప్ డేట్ జరగని విద్యార్థులతో అప్ డేట్ చేయించా లన్నారు. ముందుగా నిజామాబాద్ నగరంలోని పాఠశాలల్లో ఈ ప్రక్రియను వెంటనే చేపట్టాలని, నెల రోజుల వ్యవధిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులందరి బయోమెట్రిక్ అప్డేట్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కాగా, అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపాలని డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి కలెక్టర్ ను కోరారు. ఆధార్ సేవలలో (మిగతా 2లో)



## విద్యుత్ సరఫరాలో వినియోగదారులకు

# ఇబ్బందులు కలగకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కామారెడ్డి పట్టణంలోని కాకతీయ నగర్ లోని 33/11 కే.వి. ఉప కేంద్రము ను కలెక్టర్ సందర్శించారు. విద్యుత్ సరఫరా ఎక్కడి నుండి వస్తుంది, ఎంత మేరకు సరఫరా చేయబడుతుంది. ఒకవేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు ప్రత్యామ్నాయ చర్యలు ఎలా తీసుకుంటారు, ఎంత మంది సిబ్బంది విధుల్లో



ఉంటారు అనే విషయాలను విద్యుత్ శాఖ ఎస్ఈ ఎన్.శ్రావణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. 132/33 కే.వి. (మిగతా 2లో)

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్

# 395వ జయంతి ఉత్సవాలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఇందూరు నగరంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవాల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)



# బిజెపికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

**(మొదటి పేజీ తరువాయి)**

జరుగుతుందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అంది స్తుందన్నారు. నరేందర్ రెడ్డి స్థానికుడని, పట్టభద్రులంతా ఈ విషయాన్ని గమనించి అందుబాటు లో ఉన్న వారిని ఎన్నుకోవాలని కోరారు. స్థానికేతరులకు ఓటు వేసి వృథా చేసు కోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తూ వస్తుందని, విద్యావంతులంతా ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.విద్యావేత్త నరేందర్ రెడ్డి కి ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కరించే సత్తా ఆయనకే ఉందని అధికార కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని అబద్దాలు,అసత్య ప్రచారాలు చేసుకుంటూ ఓట్ల కోసం వస్తున్న నాయకుల మాటలు నమ్మవద్దని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దు

**- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

పట్టభద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు తమ విద్యాసంస్థలు ద్వారా ఎందరో పేద విద్యార్థులకు చదువులు అందించామని, రానున్న రోజుల్లో పేద విద్యార్థులకు రాయితీ కల్పిస్తానని హామీ



ఇచ్చాడు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ఖండించా రు. దాదాపు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. గిట్టని వాళ్ళు చేసే అసత్య ఆరోపణలు పట్టభద్రులు నమ్మవద్దని కోరారు...ఈకార్యక్ర మంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, మంత్రి జూపల్లి కృష్ణారావు, జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావు, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి ఉత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి)**

బోర్గం ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గాజుల్ పేట్, నాందేవాడ శివాజీ చౌక్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.
ధన్ పాల్ సూర్యనారాయణ ప్రసంగం:
?? హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ రక్షణ కోసం మొఘలులను ఎదిరించి, హిందూ స్వరాజ్య స్థాపనకు తన ప్రాణాలను అర్పించారని అన్నారు.
?? శివాజీ మహారాజ్ వీరత్వానికి తల్లి జిజియా బాయ్ గొప్ప స్ఫూర్తి, చిన్నతనం నుంచే ఆయనను శత్రువులను ఎదిరించేలా తీర్చిదిద్దారని కొనియాడారు.
?? మొఘలుల కాలంలో హిందువులను బానిసలుగా చేసి, మత మార్పిడులు బలవంతంగా జరిగించిన రోజుల్లో శివాజీ మహారాజ్ 17వ ఏటనే కత్తి చేతపట్టి జై భవాని అంటూ మొఘలులపై తిరుగుబాటు చేశారు.
?? నేటి యువత మొఘల్ చరిత్ర కంటే, ఛత్రపతి శివాజీ, వీరసావర్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి మహానుభావుల చరిత్ర తెలుసుకోవాలి.
?? హిందూ యువత మేల్కొని హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన సమయం ఆసన్నమైంది.
?? 2048 నాటికీ హిందూ దేశంగా మార్చడానికి ప్రతి హిందూ యువకుడు ప్రతిజ్ఞ చేయాలి, ఛత్రపతి శివాజీ మహారాజ్ మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.
?? లవ్ జిహాద్, హిందూ మతాన్ని టార్గెట్ చేసే కుట్రలను గుర్తించి, ప్రతి హిందువు తన ధర్మాన్ని పరిరక్షించాలి.
?? స్వామి వివేకానంద చెప్పినట్టు "ఉక్కు నరాలు, ఇనుప ఖండరాలు, వజ్ర సంకల్పం" కలిగిన యువతనే భవిష్యత్తు భారతదేశాన్ని నిర్మించగలరు.
ఈ కార్యక్రమంలో శివాజీ ఉత్సవ సమితి సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన టిఆర్ఎస్

### - రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని లోటు బడ్జెట్ శ్రేష్టంగా తీర్చిదిద్ధిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.
తెలంగాణ ఏర్పడిన మొదటి రోజుల్లో 65 65 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని ప్రస్తుతం ఎనిమిది లక్షల కోట్ల అప్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దిమ్మతిరిగే నిజాలు బయటపడ్డాయని ఆయన అన్నారు. ప్రస్తుతం నెలకు 6500 కోట్లు అప్పులు కడుతున్నామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ బిజెపికి మద్దతు లోపాయ కారు ఒప్పందంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలపకుండా పరోక్షంగా బిజెపి పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు పట్టభద్రులు మేధావులు గుర్తించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీల మధ్య గట్టి పోటీ ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత గ్రామస్థాయి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికలలో తన వంతు బాధ్యతగా ఆయా గ్రామాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులకు గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించే విధంగా కృషిచేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ శాసనసభ్యులు మదన్మోహన్రావు తోట లక్ష్మీ కాంతారావు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పండ్ల రాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి ఇతర కౌన్సిలర్లు సంబంధిత కళాశాల బోధన సిబ్బంది ఇతర వృత్తులలో పట్టభద్రులు న్యాయవాదులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్య మోర్తాడ్**



భారత జాతి ముద్దుబిడ్డ వీరత్వం, పరాక్రమశాలి, చత్రపతి శివాజీ మహారాజు జయంతి ఉత్సవాలను దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద చిత్రపట ానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎం. గంగాధర్, కార్యదర్శి డి. బాబురావు, కార్యవర్గ సభ్యులు ఏం. రాజేందర్, బి.సాగర్, కాశిం తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనికీ..

**సూర్య, బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మొదటగా తెలంగాణ తిరుమల తిరుపతిని దర్శించుకుని పలు కార్యాలయాలను తనిఖీ నిర్వహించారు.అనంతరం బీర్కూర్ లోని అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలకు నీరు పోసారు.అంగన్వాడీ సెంటర్ కి చేరుకొని చిన్నారులతో ముచ్చటించారు.ఆరోగ్య లక్ష్మీ పథకంలో భాగంగా గర్భిణులకు మరియు బాలింతలకు అందుతున్నటువంటి ఆహారం గురించి అంగన్వాడీ కార్యకర్తకు అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.రోగులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవలు అందిచాలని ప్రతిరోజు వైద్యాధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలియచేసారు.వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తాగునీరు మరియు విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆమె వెంట తహశీల్దార్ లత , మండల పరిషత్ అధికారి భానుప్రకాశ్, సీడీపీఓ సౌభాగ్య, మండల విద్యాధికారి వెంకన్న,ఎంపిఓ మెహబూబ్,వైద్యాధికారులు గిరిష్ తదితరులు ఉన్నారు.

# బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. రోగులను పలుకరించి వారికి మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా, పీ.హెచ్.సీ లోనే ఔషధాలను అందిస్తున్నారా అని ఆరా తీశారు. సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని మెడికల్ ఆఫీసర్ కు, సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# విద్యుత్ సరఫరాలో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సబ్ స్టేషన్ కామారెడ్డి నుండి సరఫరా అవుతుందని, రెండు 5 ఎం.బి.ఏ. ట్రాన్స్ఫార్మర్స్ నుండి 33/11 కేవి సబ్ స్టేషన్ లోకి కన్వర్ట్ చేయబడి పలు మార్గాల గుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. అంతకు ముందు ఏసి, డిసి కంట్రోల్ ప్యానల్ ను కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్ పంపిణీ నుండి వస్తున్న విద్యుత్ పలు మార్గాల గుండా సరఫరా చేయబడుతున్న వివరాలను ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు. ఈ స్టేషన్ లో రౌండ్ ద క్లాక్ సిబ్బంది అందు బాటులో ఉండి విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ ఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏడిఈ కిరణ్ చైతన్య, ఏఈ వెంకటేష్, డిఈ ఏంఆర్టి నాగరాజు, ప్రొటెక్షన్ ఏడిఈ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్‌ను అప్ డేట్ చేయించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సాంకేతిక సమస్యలు, ఇతర ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లాలో మెగా క్యాంపు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈ.డీఎం కార్తీక్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహన్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీఎస్సీడీఓ నిర్మల, పోస్టల్ అధికారి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# డ్రాంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుపడిన దొన్కల్ గ్రామానికి చెందిన గంగాధర్ బాబురావు %ం/శీ% లింగం అనే వ్యక్తికి ఆర్మూర్ కోర్ట్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజులు అతనికి జైలు శిక్ష విధించడం జరిగిందని స్థానిక ఎస్సై జి. అనిల్ రెడ్డి తెలిపారు...

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ కు చెందిన సిద్ధవ్వ అనే మహిళ ఇటీవల ఓ కెమికల్ కంపెనీకి చెందిన బస్సు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో మృతి చెందింది. దీంతో బస్వాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంపెనీ వారితో మాట్లాడి బాధిత కుటుంబ సభ్యులకు నష్టపరిహారంగా ఆరు లక్షలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం కంపెనీ తరపున చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగారెడ్డి, గ్రామ అధ్యక్షుడు సిద్ధిరాములు, మాజీ సర్పంచ్ తుడుం స్వామి, నాయకులు తుడుంజీవన్ తదితరులు పాల్గొన్నారు.

# మా స్థలంలో అక్రమంగా వెంచర్ చేస్తున్నారు

## - పై అధికారులతో మొరపెట్టుకున్న బాధితులు

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

మాకు న్యాయం చేయమంటే మాపై పోలీస్ కేస్ పెడతానని బెదిరిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి మా వంశపార్యం పరంగా వస్తున్న స్థలాన్ని అక్రమంగా వెంచర్ వేస్తుండగా బంజ నాగయ్య మనమలమైన బంజ శంకరప్ప, బంజా సంగప్ప, బంజ రాజప్పలం తమ స్థలం సర్వేనెంబర్ మూడులో ఇతరులు అక్రమంగా వెంచర్ చేస్తున్నానని అవి వెంచర్కు పర్మిషన్ ఉందా లేదా అని పర్మిషన్ లేకుంటే దాని నిలిపివేయాలని కార్యదర్శిని కోరగా మా పైనే పోలీస్ కేసు పెడతానని గాంధారి కార్యదర్శి నాగరాజు మమ్మల్ని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా స్థలాన్ని ఇతరులు మా స్థలం కాదని అంటుండగా అట్టి స్థలంలో మేము గతంలో భావితవ్వకొని పంటలు పండించుకున్నామని ఆ విషయం గ్రామస్తులకు తెలుసని ఇట్టి విషయాన్ని అధికారులను




పలుకుబడి కలిగిన వ్యక్తులు తప్పుడుతో పట్టిస్తూ ఉండడంతో మాకు తెలిసిన వారితో ఆర్టిఐ ద్వారా సమాచారం కోరగా ఆ వెంచర్కు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని సదర్ కార్యదర్శి ఆర్టిఏ లెక్కలో పేర్కొన్నారు అన్నారు. పర్మిషన్ లేని స్థలంలోని ప్లాట్లను ఎవరు కొనవద్దు అమ్మ వద్దని బోర్డు పెట్టాలని, హద్దురాలను తొలగించాలని కార్యదర్శిని కోరగా మాపైన పోలీస్ కేసు పెడతానని బెదిరిస్తున్నాడు అన్నారు. మేము ప్రభుత్వ అధికారులను కోరేది ఒక్కటే మా స్థలంలో వీరు వెంచర్ వేసి ప్లాట్లు విక్రయిస్తే ఆ తర్వాత ఆ ఫ్లాట్లకోన్న పేద ప్రజలు ఇబ్బందుల గురి అవుతారని అలా జరగకుండా ఉండేందుకే ముందస్తుగా ప్రభుత్వ అధికారులు అక్కడ బోర్డు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. మాకు బుధవారం రోజున ఎంక్వైరీ కి వస్తున్నాము మీరు రండి అని డిఎల్పిఓ డిపిఓ కి చెప్పాడని మాకు శనివారం తప్ప మరో రోజు డిఎల్పిఓ ఫోన్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధారి గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు మా ఒకరి స్థలం పైన ఇలా వ్యవహరించారా లేక ఇతర స్థలాలపై కూడా ఇలాగే వ్యవహరించారని అధికారులు సవివరంగా విచారణ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. కార్యదర్శి నాగరాజ్ తప్పుడు అసెస్మెంట్ నెంబర్ లిస్టు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాడని మాకు తెలిసిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మాకు జరుగుతున్న అన్యాయంపై బుధవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్కు, ఇలా పంచాయతీ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. తప్పుడు అసెస్మె ంట్ నెంబర్ ఇచ్చిన దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసీపీ ఆర్మూర్

**సూర్య బాల్కొండ**



రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల బాల్కొండ లో పోలింగ్ రెండు పోలింగ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ జే.వెంకటేశ్వర రెడ్డి రెండు పోలింగ్ కేంద్రాలను బుధవారం నాడు పరిశీలించారు. నిజామాబాద్ ,కరీంనగర్, అదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలోని శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌలిక వసతుల గురించి మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా, ర్యాంప్, టాయిలెట్స్ తదితర వసతులను కల్పించాలన్నారు. ఇలాంటి అవాతరాలు లేకుండా ఎన్నికలను సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నలడిగి వారి ప్రజ్ఞ పాటవాలను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు రాబోవు పదవతరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు ,తరువాత ఉపాధ్యాయులతో విద్యార్థులకు ముఖ్యమైన గణిత మెలకువల గురించి నిపుణలచే విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అదనపు గదులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట స్థానిక సబిన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేష్, మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడింగ్ బదులుగా మార్కుల విధానం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ ఫిబ్రవరి 19, 2025 న పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన కోసం మండల విద్యాశాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది, వీటిలో మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్,సబ్జెక్టు నిపుణులు ప్రశాంత్ కుమార్,వి శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు ఉన్నారు ఈ రోజు స్థానిక మోడల్ స్కూల్, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిసాన్ నగర్ పాఠశాలలను పరిశీలన చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. బాల్కొండ మండలం లో రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు మరో టీమ్ కిసాన్ నగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో మండలం లోని ప్రతి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన ఇంటర్నల్ మార్కులను క్షుణ్ణంగా పరిశీలిస్తాయి. ఈ పరిశీలన ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి, తద్వారా వారి అభ్యసనానికి మెరుగైన మార్గదర్శనం అందించడానికి వీలుంటుంది. 2024-25 విద్యా సంవత్సరం నుంచి గ్రేడింగ్ పద్ధతికి బదులుగా ఫలితాలు మార్కుల రూపంలో ఇవ్వనున్నట్టు స్పష్టం చేశారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు.

**మోపాల్ -**

నిజామాబాదు పట్టణం లోని,రెండో టౌన్ పరిధి లో ఓ ఇంట్లో దొంగలు పడ్డారు. స్థానికంగా నివాసముండే లైన్ మేన్ అజిత్ సింగ్ కుటుంబం మంగళవారం పంక్షన్ వెళ్లి బుధవారం ఉదయం వచ్చి చూచే లోపు ఇంట్లో దొంగలు పడ్డారు. 5తులాల బంగారం, రూ. 85వేల నగతు దోచుకెళ్లారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పి ఆర్ టి యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య కామారెడ్డి టౌన్**



పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రిటైర్డ్ టీచర్ శేఖర్ సార్ మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది శేఖర్ సార్ ఉపాధ్యాయ వృత్తి కన్నా ముందు 1989లో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా ఉండి మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన షబ్బీర్ గారికి గెలుపులో భాగమై కృషి చేసినాడు మరియు ఇకనుండి మునుముందు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తన వంతు పార్టీ మేలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు బీసీ సెల్ మండల మండల అధ్యక్షుడు అబ్రబోయిన రాజేందర్ బిక్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గంగల స్వామి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక పోతుల గుట్ట వద్ద ఉన్న 132 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నేడు గురువారం హైదరాబాదులోని విద్యుత్ సౌదా వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిఐ చేసిన విద్యుత్ కార్మికులకు జేఎల్ఎం పోస్టులు కేటాయించాలని, డిగ్రీ పీజీ చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్ గా నియమించాలని, డిప్లమా చేసినవారికి సబ్ ఇంజనీర్ పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ బత్తుల సతీష్, చలిమెడ శివానంద్ విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులను పరిశీలించిన పంచాయతీ రాజ్ ఏఈ

**సూర్య బోధన్**

బోధన్ మండలంలోని ఊట్పల్లి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతను బుధవారం పంచాయతీ రాజ్ ఏఈ నిఖిత పరిశీలించారు. ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వార మొరం రోడ్డు పనులలకు 10 లక్షలు, నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు మంజూరైనట్లు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టప్పా సాయిలు ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన పనులు జోరుగా కొనసాగుతున్నాయని అన్నారు. ఊట్పల్లి నుండి ఎరాజ్ పల్లి- మంగల్ పాడ్ లింక్ రోడ్డు వరకు కొనసాగుతున్న మొరం రోడ్డు నిర్మాణ పనులను, నూతన అంగన్వాడీ భవన నిర్మాణ పనులను బోధన్ పంచాయతీ రాజ్ ఏఈ నిఖిత పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన మాజీ మంత్రివర్యులు, రైతు భాంధవుడు, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి, ఇందుకు సహకరించిన పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సంజీవ్ రెడ్డి, నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి లకు గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యతోనే భవిష్యత్తు బాగుపడుతుంది

**సూర్య రెంజల్**




విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుందని మండల విద్యాశాఖ అధికారి ఆంజనే యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఎం జడ్పిహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవము పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి, ఉన్నతమైన టువంటి చదువులను చదవాలంటే కేవలం విద్యతోనే భవిష్యత్తు బాగుప డుతుం దన్నారు. మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మాజీ జిల్లా అధ్యక్షులు శంకర్, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి కిషోర్, ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్, ఉపాధ్యాయులు భూమయ్యప్ప,గంగాధర్, కృష్ణమూర్తి, గంగాధర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొ న్నారు.



## చత్రపతి శివాజీ స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలి

**సూర్య- బిక్కనూర్**

చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకెళ్లాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని రామేశ్వర్ పల్లి లో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, బి.ఎం.ఎస్ అధ్యక్షుడు సందుగారి రవీందర్ రెడ్డి, హిందూ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం కేంద్రంలో మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఉర్దూ ప్రైమరీ పాఠశాలలను మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ రెడ్డి సందర్శించారు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు, ఆయన వెంట ఎంపీ ఓ గంగా మోహన్, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల సత్యా గార్డెన్స్ లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ.. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని కోరారు.. నరేందర్ రెడ్డి విద్యావేత్తగా , సామాజిక వేత్తగా, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.. ఎంతో మంది పేద విద్యార్థులకు తన విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందిస్తున్నారని తెలిపారు.. శాసనమండలిలో పట్టభద్రుల తరపున గళం వినిపించడమే గాక, వారి సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డి గారు కృషి చేస్తారని అన్నారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ నోటిఫికేషన్స్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు..



రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు..విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అంకితభావంతో పని చేస్తున్నారని తెలిపారు.. ఈ నెల 27 వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని పట్టభద్రులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు విజ్ఞప్తి చేశారు.. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ గారు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావు , డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో గ్రోమోర్ కేంద్రం ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోరమాండల్ ఇంటర్నేష నల్ లిమిటెడ్ మన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రోమోరు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రోమోర్ యజమాన్యం రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించి రైతుల మండనలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ లింబాద్రి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి, నాయకులు నరసింహారెడ్డి, మద్ది సూర్యకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష సామాగ్రి వితరణ

**భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి,కామారెడ్డి జిల్లాలో తహసీల్దార్గా పని చేస్తున్న బద్దం ఉమలత పరీక్ష సామాగ్రినీ వితరణగా అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ విద్యనభ్యసించినపుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి స్వామి, పీ. ఆర్.టి.యు మండల అధ్యక్షుడు ఎడ్ల శేఖర్,లింబాద్రి,మేకల వినోద్,గట్టు ఈశ్వర్,వినయ్ సాగర్,బద్దం శివకుమార్,రఘువాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..

**సూర్య- నవీపేట్:**

మండల కేంద్రంలో గల శివాజీ చౌక్ వద్ద అలాగే జన్నేపల్లి, యంచ, నాళేశ్వర్ గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించి చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మోస్రా సాయి రెడ్డి మాట్లాడుతూ..భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని చత్రపతి శివాజి మహరాజ్ చరిత్ర, హిందూ సామ్రాజ్య ఏర్పాటుకు ఆయన చేసిన యుద్ధాలు, వీరోచిత పోటాలను ఆయన కొనియాడారారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాధ, విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ రాజు, రమణారావు, వీరేందర్ రావు, ఆదినాథ్, చామంతి రాజు, మోస్రా సతీష్, అరవింద్ రెడ్డి, ప్రవీణ్, సందీప్, శ్రీకాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు.



## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య రెంజల్ :**



విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని తహసిల్దార్ శ్రవణ్ కుమార్ సూచించారు. రెంజల్ మండలంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ తనిఖీ చేశారు. తరగతులలో విద్యార్థులకు విద్యను అందిస్తున్న విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెనూ సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. బియ్యాన్ని, సరుకులను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ అర్షియా నాజమ్, వసతి గృహ వార్డెన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కామారెడ్డి రైల్వేస్టేషన్ ను సందర్శించిన జీఎం

**సూర్యకామారెడ్డి, జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ పరిశీలించారు. పనులు త్వరగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. అధికారులు పర్యవేక్షణ చేస్తూ పనులు త్వరగా పూర్తిచేసేలా కృషి చేయాలని కోరారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రంగంపేట్ గ్రామం లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రంగంపేట గ్రామస్తులతోపాటు మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి పోసానిపేట మాజీ సర్పంచ్ గిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్రామాల ప్రజలు బుధవారం కామారెడ్డికి వచ్చిన రైల్వే %+వీ% అరుణ్ కుమార్ జైన్ కలిసి వినతి పత్రం అందజేశారు. రంగంపేట వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలనీ కోరారు. రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల 10 గ్రామాల ప్రజలకు ప్రయాణికులకు అణువుగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో రంగంపేట్, పోసానిపెట్, మోషంపూర్, ఇస్రోజీవాడి, గొల్లపల్లి, మార్కల్, వడ్లూర్ ఎల్లారెడ్డి ప్రజలు 200మంది పాల్గొన్నారు. గతం లో కూడా 2019 సం. లో గజానాన్ మల్యా గారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమం లో రామారెడ్డి మండల మాజీ %గ్రాజ% మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరెడ్డి మహేందర్ రెడ్డి నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం..

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో బుధవారం యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దర్యాపూర్ చెందిన రాథోడ్ త్రిష (19) ఉదయం టిఫిన్ తీసుకుని వస్తానని చెప్పి మార్కెట్ కు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లి మీనాబాయి మార్కెట్ కు వెళ్లి చూడగా త్రిష కనిపించకపోవడంతో అనుమానం వచ్చి తన అన్న కొడుకు బాదల్ ను పిలిపించుకొని గ్రామం తో పాటు బస్టాప్, రైల్వేస్టేషన్ తోపాటు అన్నిచోట్ల గాలించగా ఎక్కడ కనిపించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇంటి ముందర గల మహిపాల్ పై అనుమానం కలదని, మా అమ్మాయి బ్లాక్ కలర్ పంజాబ్ డ్రెస్ పై వెళ్లిందని తల్లి మీనాబాయి ఫిర్యాదు చేయడం జరిగిందని. అట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో - ధర్నా చౌక్ లో నిరసన.

**మోపాల్**



కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం నగరంలో ధర్నా చౌక్‌లో నిరసన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మట్లాడుతూ కేంద్ర బడ్జెట్ సంపన్నులకు, కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. పసుపు బోర్డుకు నిధులు కేటాయించలేదని విమర్శించారు. బోధ్గా-బీదర్ రైలే మార్గం ఉనికి లేదన్నారు. నాయకులు రమేష్ బాబు, ఆకుల పాపయ్య, వనమాల కృష్ణ, ఖిజా, గంగాధర్, అద్దంకి రాజేశ్వర్, రాజయ్య, పెద్ది వెంకట్రాములు, న్యాషఫీ, ఎం సుధాకర్, వెంకన్న, సాయన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి..

**సూర్య,భీమ్‌గల్**



ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బుధవారం భీమ్‌గల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను కలవడ జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పర్స అనంత రావు, మల్లెల లక్ష్మణ్,నల్లూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో అల్పాహార పంపిణీని పరిశీలించిన మండల విద్యాధికారి

**సూర్య బాల్కొండ**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకం విద్యార్థులు చదువుకోడానికి చక్కగా ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు అందించే అల్పాహార పంపిణీని మండల విద్యాధికారి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారాన్ని అందించి 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచి మంచి ఫలితాలు తీసుకురావాలని ఆదేశించారు. మంచి అల్పాహారాన్ని అందించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అల్పాహార పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ గణేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పట్టణ బిజెపి కార్యకర్తలు సమావేశం ఎమ్మెల్సీ ఎన్నికలపై వ్యూహరచన

### - పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని బిజెపి పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %మీజ% ఎన్నికల సందర్భంగా కామారెడ్డి పట్టణ నాయకుల సమావేశం పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న 3 %మీజ% స్థానాలు బీజేపీ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయం అని అన్నారు. కామారెడ్డి పట్టణంలో ఉన్న ప్రతి ఓటరును కలిసి బీజేపీ బలపరిచిన ఉపాధ్యాయ %మీజ% అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల %మీజ% అంజిరెడ్డి లకు మొదటి స్థానంలో ఉన్న వారి పేర్ల ముందు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేయాలని అన్నారు. సమావేశంలో కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని స్థానిక బిజెపి నాయకులు అధ్యక్ష కార్యదర్శులు పట్టణ కమిటీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కన్న కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన నేరస్తునికి 07 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 10 వేల జరిమాన

### - జిల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ వెల్లడి



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కన్న కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో (పోక్సో) నేరస్తుడు అయిన జెర్రీపోతుల దేవరాజు, 41 సం గల వ్యక్తికి 07 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ బుధవారం తీర్పు చెప్పారు. బీబీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలికను 2024 జనవరి 14న ఇంటి బయట అడుకుంటున్న కూతురిని ఇంట్లో ఎవరు లేరని తండ్రి అయిన జెర్రీపోతుల దేవరాజు ఇంట్లోకి పిలిచి కూతురిపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై తన తల్లి బీబీపేట మార్కెట్ వెళ్లి ఇంటికి రాగానే తల్లికి జరిగిన విషయాన్ని చెప్పడంతో 2024 జనవరి 15న స్థానిక బీబీపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి సాక్షులను విచారించి, నేరస్తుడిని అరెస్ట్ చేసి అన్ని సాక్షాదారాలను సేకరించి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితుడిపై మోపిన నేరం రుజువు అయిందని 07 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును సరియైన పద్దతిలో విచారణ చేసిన అప్పటి డిఎస్పిలు శ్రీనివాసులు (ప్రస్తుత ఎల్లారెడ్డి డిఎస్పి), ఆర్. ప్రకాష్, నాగేశ్వర రావు, అప్పటి సిఐ తిరుపయ్య, ఎస్ఐ యస్. అనిల్, పోలీసు తరపున వాదనలు వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత కామారెడ్డి ఎఎస్పీ చైతన్య రెడ్డి ప్రస్తుత సిఐ సంపత్ కుమార్, ఎస్ఐ ప్రభాకర్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ ప్రమోద్ రెడ్డి, ప్రవీణ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## మహాకుంభమేళాలో డాక్టర్ సిద్ధిరాములు పవిత్ర స్నానం

**సూర్య రాజంపేట**



ప్రయాగ్రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో బుధవారం రాజంపేట మండల కేంద్రానికి చెందిన డాక్టర్ సిద్ధిరాములు కుటుంబ సమేతంగా పవిత్ర స్నానం చేసి, భక్తి పరవశంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రివేణీ సంగమం వద్ద బోటులో చేరుకొని గంగా మాతకు హారతులు ఇచ్చిన అనంతరం, మహా కుంభంలో స్నానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మహాకుంభమేళాలో పాల్గొనడం ఒక అద్భుతమైన అవకాశం. ఇలాంటి భక్తిమయమైన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు.

## టోల్ ప్లాజా సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా లో పనిచేస్తున్న 40 మంది సిబ్బందిని తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని, టోల్ ప్లాజా యూనియన్ అధ్యక్షుడు కాసాల నర్సాగౌడ్ టోల్ ప్లాజా మేనేజర్ ను కోరారు. బుధవారం కార్మికులతో కలిసి తమకు ఉద్యోగ భద్రత కల్పించి కార్మికులను తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు. టోల్ ప్లాజా యజమాన్యం ప్రకారం తాము పని చేస్తున్నామని, ఇప్పటికైనా 40 కుటుంబాల జీవితాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే విధులలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా యూనియన్ సభ్యులు, టోల్ ప్లాజా కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.

**సూర్య ఎల్లారెడ్డి**



సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల ను బుధవారం స్థానిక ముత్యాల పోచమ్మ ఆలయంలో శివాజీ మహారాజ్, చిత్రపటానికి బాల్ థాక్రే చిత్రపటానికి స్థానిక బిజెపి నాయకులు బజరంగ్దళ్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు లో అనంతరం భజరంగ్ దళ్ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజి మహారాజ్ చిత్ర పఠాన్ని ట్రాక్టర్ పై ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారిపై కాషాయ జెండాలు పట్టుకొని యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ డిజె సౌండ్ లో యువకులు నృత్యాలు చేస్తూ జై భవాని , వీర శివాజీ, అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా స్థానిక గాంధీ చౌక్ మీదుగా శివాజీ చౌక్ చేరుకున్నారు . పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామల యువకులు ,కాషాయ జండాలను చేతబట్టి శివాజీ మహారాజకీ జై అంటూ నినాదలు, నృత్యలు చేస్తు డీజే తో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం, శివాజీ విగ్రహానికి స్థానిక వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ పోలీసు బలగాలతో కట్టుదిట్టంగా భద్రత ఏర్పాటు చేశారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**సూర్య రెంజిల్ :**

మండలంలోని బోర్గం, రెంజల్ గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చేపట్టినటువంటి గుర్తు చేస్తూ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా నిలిచాడు. భారతమాత ముద్దుబిడ్డగా, స్త్రీలను గౌరవించి, హిందూ ధర్మ సామ్రాజ్యానికి వన్నెతెచ్చిన మహా వీరుడు శివాజీ అని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో చత్రపతి శివాజీ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హిందూ ధర్మ యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.



## సీతాల దేవికి ఘనంగా బోనాలు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో రజకులు బుధవారం సీతల దేవికి ఘనంగా బోనాలు తీశారు.రజకుల ఆరాధ్య దైవం అయిన సీతలా దేవి,మల్లికార్జున స్వామికి రజకులు ఇంటికో బోనం తీసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ రజక సంఘం పెద్దలు సభ్యులు చాకలి అజయ్ కుమార్,బాబు,సంతోష్,బిక్కండ్ల సుభాష్,బండల్ల యాదగిరి,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతో కాంగ్రెస్ ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి గురించి ప్రచారం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల శంకర్ నేత

**సూర్య ఎల్లారెడ్డి**

ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు అన్నా సాగర్ ఎంపీటీసీ పరిధిలోని అజామాబాద్ గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత ఆధ్వర్యంలో ప్రచారం చేశారు అనంతరం కుమ్మరి మల్లేష్ శ్రీనివాస్ గార్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అభ్యర్థిని గెలిపించవలసిందిగా అభ్యర్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్నాసాగర్ ఎంపిటిసి పరిధి కోఆర్డినేటర్లు గురు ప్రతాప్, చింతల శంకర్, మల్లేష్ శ్రీనివాస్, పట్లోళ్ల కిష్టయ్య, లచాగౌడ్, సాయన్న, రావుల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బైక్ అదుపు తప్పి ఇద్దరికీ తీవ్ర గాయాలు.

**సూర్య , నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామ శివారులో బుధవారం సాయంత్రం ప్రధాన రహదారిపై బైక్ అదుపు తప్పడంతో బైక్ పై వెళుతున్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామానికి చెందిన అబ్రహం,వీరేశంగౌడ్ లు పెద్దగుట్టకు వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మాల్తుమ్మెద శివారులో ప్రధాన రహదారిపై బైక్ అదుపుతప్పి పడిపోయింది.దింతో బైక్ పైన వెళ్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి .సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కొరకు వారిని మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

## అత్యవసర చికిత్స నిమిత్తం 5లక్షల ఎల్ఓసి చెక్కు అందించిన ఎమ్మెల్యే మదన్మోహన్.

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల పరిధిలోని కళ్యాణి గ్రామానికి చెందిన ఆకుల వెంకటి అనారోగ్యానికి గురి కావడంతో మంగళవారం నాడు హైదరాబాదుకు తరలించి నిమ్స్ హాస్పటల్ లో చేర్పించారు. అక్కడ డాక్టర్లు పరీక్షించి అతని ఆరోగ్యం పూర్తిగా క్షీణించిందని, అత్యవసరంగా మెరుగైన వైద్యం అందించాలని తెలపడంతో వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా,కళ్యాణి గ్రామ అధ్యక్షులు సంజీవులు ద్వారా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావును సంప్రదించి అత్యవసర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు 5 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును బాధితుని తనయుడు ఆకుల నాగరాజుకు అందజేశారు. అనంతరం బాధితుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## లింగంపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకట్ రావ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ ఎస్సైగా వెంకట్ రావ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఆయన నస్రుల్లాబాద్ ఏఎస్ఐగా విధులు నిర్వహించి పదోన్నతి పై లింగంపేట ఎస్సైగా విధుల్లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని అన్నారు.సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మండల పరిస్థితితులు అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని వారికి సూచించారు.రెండు నెలల వ్యవధిలో ఇదివరకు ఇక్కడ పని చేసిన ఇద్దరు ఎస్సైలు శ్రావణ్ కుమార్,సుధాకర్ లు అనిశ వలలో చిక్కుకున్నారు.అప్పటి నుండి లింగంపేట్ పోలీస్ స్టేషన్ కు ఏ ఎస్ఐ రావాలన్నా సాహసించలేదు.

## మండలం లో సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనికీ..

**సూర్య, బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మొదటగా తెలంగాణ తిరుమల తిరుపతిని దర్శించుకుని పలు కార్యాల యాలను తనిఖీ నిర్వహించారు.అనంతరం బీర్కూర్ లోని అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలకు నీరు పోసారు.అంగన్వాడీ సెంటర్ కి చేరుకొని చిన్నారులతో ముచ్చటించారు.ఆరోగ్య లక్ష్మీ పథకంలో భాగంగా గర్భిణులకు మరియు బాలింతలకు అందుతున్నటువంటి ఆహారం గురించి అంగన్వాడీ కార్యకర్తకు అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.రోగులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవలు అందిచాలని ప్రతిరోజు వైద్యాధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలియచేసారు.వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తాగునీరు మరియు విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆమె వెంట తహశీల్ధార్ లత , మండల పరిషత్ అధికారి భానుప్రకాశ్, సీడీపీఓ సౌభాగ్య, మండల విద్యాధికారి వెంకన్న,ఎంపిఓ మెహబూబ్,వైద్యాధికారులు గిరిష్ తదితరులు ఉన్నారు.